క్లుప్తంగా

పోస్టల్ అకౌంట్స్ మేళా

ఖానాపురం : మండలంలోని ఐనపల్లి మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో శనివారం నర్సంపేట పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ అకౌంట్స్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ పోస్టల్ ఖాతాతో విద్యార్థులకు భవిష్యత్‌లో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఖాతాలు తీసుకోవడం ద్వారా ఇన్సూరెన్స్ అవకాశాలు కూడా లభిస్తాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్ పోస్ట్‌మాస్టర్ దార్ల రాజేందర్, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి బ్రహ్మగర్జనను విజయవంతం చేయండి

సంగెం : హైదరాబాద్‌లో నేడు (ఆదివారం) నిర్వహించ తలపెట్టిన బ్రహ్మగర్జనను విజయవంతం చేయాలని తెలంగాణ బ్రహ్మగర్జన సేవా సంఘం మండల కో కన్వీనర్ అప్పె నాగార్జునశర్మ పిలుపునిచ్చారు. బ్రహ్మ గర్జనకు మండలం నుంచి అధిక సంఖ్యలో బ్రాహ్మణులు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎంపీటీసీకి న్యాయం చేయాలి

దుగ్గొండి : దళిత వర్గానికి చెందిన ఎంపీటీసీపై దాడి చేస్తే నేటి వరకు సంబంధిత వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం హాస్యాస్పదంగా ఉందని యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోర్కటి నవీన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లక్ష్మీపురం ఎంపీటీసీ సుమన్‌పై ముదిరాజ్ కులానికి చెందిన ఉపసర్పంచ్ (ఇన్‌చార్జ్ సర్పంచ్) పాండవుల సురేందర్ దాడిచేయగా తలకు తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. ఇద్దరూ అధికార పార్టీకి చెందిన వారే అయినా చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని, ఎంపీటీసీకి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదాసి సాంబయ్య, ప్రవీణ్, సందీప్ పాల్గొన్నారు.

షాపులో చోరీకి యత్నం

చెన్నారావుపేట : మండలంలోని ఓ షాపులో శుక్రవారం రాత్రి దుండగులు చోరీకి యత్నించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చెన్నారావుపేటకు చెందిన గంగిడి మానిక్‌రెడ్డి కొంతకాలంగా ఎస్‌బీఐ సమీపంలో కిరాణం షాపు నిర్వహిస్తున్నాడు. ఉదయం వ్యాపారం అనంతరం రాత్రి షాపు బంద్ చేసి ఇంటికి వెళ్లాడు. శనివారం ఉదయం వచ్చి చూడగా షాపు రేకుకట్ చేసి సిగరేట్ ప్యాకెట్లు ఎత్తుకెళ్లారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటన స్థలాన్ని పరిశీలించినట్లు ఏఎస్సై లక్ష్మణమూర్తి తెలిపారు. చోరీ జరగలేదని, చోరీకి యత్నించినట్లు తెలిపారు. కాగా ఎదురుగా ఉన్న సిద్దేశ్వరాలయంలో ఇటీవల దుండగులు హుండీని ఎత్తుకెళ్లారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా పెట్రోలింగ్ నిర్వహించాలని వ్యాపారులు కోరుతున్నారు.

పురుగుల మందుతాగి యువరైతు ఆత్మహత్య

నల్లబెల్లి : మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన యువ రైతు రాదారపు నవీన్ కుమార్ (27) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా నవీన్‌కుమార్ ఆరు నెలలుగా అల్సర్‌తో బాధపడుతున్నాడు. ఆస్పత్రుల చుట్టు తిరిగి మందులు వాడిన తగ్గడంలేదు. శనివారం ఉదయం అల్సర్ నొప్పి తీవ్రంగా ఉండడంతో మనస్తాపానికి గురై ద్విచక్ర వాహనంపై వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. తిరిగి ద్విచక్ర వాహనంపై ఇంటికి వచ్చి ఆవరణలో కిందపడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై నైనాల నగేష్ పేర్కొన్నారు.

నవీన్ కుమార్ (ఫైల్)

అప్పుల బాధతో కౌలురైతు..

చెన్నారావుపేట : అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మగ్దుంపురం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన ఇస్లావత్ బాలు(46) రైతు ఐదెకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకున్నాడు. పంటలు పండక పోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు. దీంతో పెట్టుబడి కోసం చేసిన అప్పులు రూ.ఐదు లక్షలు తీర్చలేక మనోవేదన చెందాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదేరోజు రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య రమ, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇస్లావత్ బాలు (ఫైల్)


నల్లబెల్లి: వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న తిరుపతిరెడ్డి


పర్వతగిరి: వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు


సంగెంలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

జన బాంధవుడు వైఎస్సార్

జన బాంధవుడు, దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్, వైఎస్సార్‌టీపీ నాయకులు శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉమ్మడి రాష్ట్రంలోఅమలు చేసిన పథకాలను గుర్తు చేసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్


పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు


నర్సంపేట: వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


దుగ్గొండి: వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న శ్రీనివాసరెడ్డి


వర్ధన్నపేట: నివాళులర్పిస్తున్న నాయకులు


చెన్నారావుపేటలో..

ఎమ్మెల్యే 'పెద్ది'కి సన్మానం


ఎమ్మెల్యేను శాలువాతో సత్కరిస్తున్న బాధ్యులు

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గానికి వైద్యకళాశాలకు తీసుకువచ్చిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్, డివిజన్, మండల పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా బాధ్యులు అభినందనలు తెలిపారు. అలాగే నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, న్యాయవాదులు షేక్ రహీమొద్దీన్, దొంతి సాంబయ్య, పుట్టపాక రవి, మోటాడూరి రవి, కంసాని అశోక్, ఆర్‌ఎంపీ డాక్టర్లు, పార్టీలకతీతంగా నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో కోడెం సాంబయ్య, భూక్యా వీరన్న, మోతె తిరుపతిరెడ్డి, భాస్కర్, వీరన్న, పాత శ్యాంప్రసాద్, వీరన్న, కేశవరెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయ సమితికి భవన నిర్మాణం

నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన స్థలం కేటాయించి రూ.20లక్షలతో సమన్వయ సమితికి భవన నిర్మాణం చేస్తామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట ఇవ్వడం సంతోషంగా ఉందని సమన్వయ సమితి గౌరవ అధ్యక్షుడు పెరుక కరుణ అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గొర్రె రాధ, పెరుక కరుణ, నాయిని సునీత, వాసం కరుణ, ఎస్‌కె.ఖాజాబీ, వజినేపల్లి శారద, పద్మ, మాధవి, మంజుల, వడ్లకొండ స్వరూప, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

మోదీ సభకు తరలిన బీజేపీ నాయకులు


నర్సంపేట: మోదీ సభకు వెళ్తున్న బీజేపీ నాయకులు


ఖానాపురం: సభకు వెళ్తున్న బీజేపీ శ్రేణులు


చెన్నారావుపేట నుంచి వెళ్తున్న బీజేపీ నాయకులు

నర్సంపేట : హనుమకొండలో నిర్వహించిన విజయ సంకల్ప యాత్ర మోదీ బహిరంగ సభకు నర్సంపేట నుంచి బీజేపీ నాయకులు శనివారం తరలివెళ్లారు. ఈ మేరకు పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ ఆధ్వర్యంలో వివిధ బూత్‌ల నుంచి బూత్ అధ్యక్షులు, శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌లు బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధికార ప్రతినిధి చిలువేరు రజనిభారతి, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, కల్వచర్ల రామాంజనేయులు, యువమోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్, యువమోర్చా పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రమేష్‌పాండ్యా, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ కందికొండ శీను, చింతం విజయరాణి, కందికట్ల నాగరాజు, రవి, సప్తగిరి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలిన బీజేపీ శ్రేణులు

ఖానాపురం : హనుమకొండలో నిర్వహించిన ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీజేపీ శ్రేణులు శనివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ జల్లి మధు మాట్లాడుతూ బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీజేపీ అధికారంలోకి రావడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

చెన్నారావుపేట : వరంగల్‌లో జరిగిన ప్రధాని మోదీ సభకు మండలంలోని పలు గ్రామాల నుంచి బీజేపీ నాయకులు, ప్రజలు తరలివెళ్లారు.

మొక్కలు నాటాలి

నర్సంపేట : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని అక్షర ద స్కూల్, బిట్స్ స్కూల్‌లో శనివారం హరితహారం పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్‌రెడ్డి పాల్గొని పిల్లలతో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని తెలిపారు. హరితహారం సందర్భంగా విద్యార్థులు గ్రీన్ కలర్ దుస్తులు ధరించి ఇంటి వద్ద నుంచి మొక్కలు తెచ్చి నాటారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

ఐనవోలు : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని గర్మిళ్లపల్లి సర్పంచ్ గండి మల్లికాంబ రమేష్ అన్నారు. శనివారం గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన 12 మంది కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు శంకపెల్లి వెంకటాద్రి, రమేష్, సాయిలు, రాకేష్, శంకపెల్లి రాజు, సాంబరాజు, లిఖిత్, శ్రీకాంత్, శ్రావణ్, ఎండీ అబ్జల్, మైనొద్దీన్ ఉన్నారు.

అడుగుకో.. గుంత


గుంతలమయంగా రోడ్డు

- పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

చెన్నారావుపేట : రోడ్డు పనులు పూర్తి కాక అడుగుకో గుంతగా మారింది. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ రోడ్డు పనులను మధ్యలోనే వదిలేశాడు. దీంతో రోడ్డుపై కాలుతీసి కాలు వేయలేని పరిస్థితి. వివరాలు.. మండలంలోని పాపయ్యపేట నుంచి ఎల్లాయగూడెం మీదుగా జల్లీ గ్రామం వరకు రోడ్డు వేయాల్సి ఉంది. కానీ జల్లీ నుంచి తారురోడ్డు పనులు పాపయ్యపేట గ్రామ శివారు వరకు వేసి వదిలేశారు. రెండేళ్ల క్రితం రోడ్డు వేయడానికి పొక్లెయిన్‌తో మట్టి తొలగించారు. దీంతో వర్షానికి భారీ గుంతలు ఏర్పడి నడిచేందుకు సైతం ఇబ్బందులు పడుతున్నామని హట్య తండా, పాపయ్యపేట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు కాంట్రాక్టర్ ఎందుకు వదిలేశాడో.. ఇప్పటికి ఎవరికి తెలియడం లేదని, గ్రామ పాలకులు కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే ఉన్నతాధికారులు గ్రామంలో రోడ్డు పనులు కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


నర్సంపేట రూరల్: దీక్ష వద్ద మాట్లాడుతున్న న్యూడెమోక్రసీ నాయకులు

నర్సంపేట రూరల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి అజయ్ అన్నారు. నర్సంపేట మండల పరిషత్ కార్యాలయంలో జీపీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం మూడో రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా న్యూడెమోక్రసీ నాయకులు సంఘీభావం వ్యక్తంచేశారు. నాయకులు బరిగెల కుమార్, సురేష్, సారంగపాణి, సుమన్, జీపీ సిబ్బంది పొన్నం ఆనంద్, శ్రీనివాస్, యాకుబ్, మహేందర్, శ్రీనివాస్, శ్రీశైలం, సాంబయ్య, రమేష్, కోటి, వీరన్న, నర్సయ్య, కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన దీక్షలు

దుగ్గొండి : జీపీ కార్మికుల సమస్యలను పరిష్కారించాలని చేపట్టిన రిలేదీక్షలు శనివారం మూడో రోజుకు చేరాయి. పారిశుద్ధ్య కార్మికులను పర్మనెంట్ చేసే వరకు ఉద్యమం ఆపేది లేదని మండల జేఏసీ కన్వీనర్ గాదం రాజాలు అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగోజు బ్రహ్మాచారి, ముస్కు రాజు, పుట్టపాక రాజేందర్, క్రిష్ణమూర్తి, శ్రీరామోజు భిక్షపతి, భగవాన్‌రెడ్డి, యాకయ్య పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన సమ్మె

గీసుకొండ : మండలంలోని గ్రామపంచాయతీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి చేపడుతున్న సమ్మె శనివారం మూడో రోజుకు చేరుకుంది. ఎంపీడీఓ కార్యాలయం వద్ద చేపడుతున్న దీక్షలో సీఐటీయూ జిల్లా నాయకుడు తొగటి బ్రహ్మాచారి, గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ అలి, మండల అధ్యక్షుడు కనకాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

ఖానాపురం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో చేపట్టిన జీపీ కార్మికుల సమ్మె శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా సమ్మెలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.

కార్మికులు సమ్మెలో.. పాలకులు విధుల్లో..


గేట్‌వాల్వ్ తిప్పుతున్న సర్పంచ్ రజితభిక్షపతి


రాయపర్తిలో శునకాన్ని తొలగిస్తున్న స్థానికులు

గీసుకొండ : తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు మూడు రోజుల నుంచి విధులను బహిష్కరించి సమ్మె చేస్తున్నారు.. దీంతో పలు పంచాయతీల్లో పనులు చేసే వారు లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కాగా ఆయా గ్రామాల్లో పంచాయతీ ఉద్యోగులు చేసే పలు అత్యవసర పనులను సర్పంచ్‌లు చేస్తూ నెట్టుకొస్తున్నారు. శాయంపేటహవేలిలో ట్యాంకు నుంచి నీటిని గ్రామంలోని ఇళ్లకు విడిచే గేట్ వాల్వ్‌లను తెరవడం, బంద్ చేయడం లాంటి పనులను శనివారం సర్పంచ్ రాజబోయిన రజిత, ఆమె భర్త భిక్షపతి చేపట్టారు.

సమ్మెతో తప్పని ఇబ్బందులు

రాయపర్తి: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు నిరవధిక సమ్మెలో పాల్గొంటుంటే మరోవైపు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. శనివారం మండలకేంద్రంలోని వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై ఓ శునకం (కుక్క)ను గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఈ క్రమంలో ఆ కుక్కను తీసేవారు లేకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. ఆ కుక్కపై నుంచి మరో వాహనం వెళ్తే చిద్రమయ్యే అవకాశం ఉండడంతో చేసేదేమీలేక ఓ ఆటో డ్రైవర్ ఆ కుక్కను తాడును కట్టి రోడ్డుపక్కకు ఈడ్చుకెళ్లాడు. జన రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో ఇబ్బందులు పడే అవకాశాన్ని ఆ ఆటోడ్రైవర్ గమనించి తీసుకెళ్లాడు. ఇలా ప్రతీ రోజు తీయాలంటే ఏ గ్రామస్తులు చేయలేరని వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తేనే బాగుంటుందని అక్కడివారు అనుకుంటూ వెళ్లడం విన్పించింది.

ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం



నర్సంపేట: అంబేడ్కర్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు


నర్సంపేట రూరల్ : మాట్లాడుతున్న సాంబరెడ్డి


దుగ్గొండి: పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు


చెన్నారావుపేట: పోలీసుల అదుపులో కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట : ప్రధాని మోదీ వరంగల్ పర్యటన సందర్భంగా సీపీఐ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సీపీఐ జిల్లా సభ్యుడు గోవర్ధన్ మియాపురం అన్నారు. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మోదీ పర్యటన సందర్భంగా తెలంగాణ విభజన హామీలను ప్రస్తావిస్తూ ప్రశ్నిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లకు తరలించడం హేయమైన చర్యని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం నాగరాజు, చెట్టే మమత, ఎండి.యాకుబ్‌పాషా, వీరన్న, సురేష్, వెంకటాద్రి, భవాని, సరిత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగు గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీలను ఇంత వరకు అమలు చేయకుండా మభ్య పెడుతూ పాలన సాగిస్తున్నారన్నారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, కూరగాయల ధర పెరుగుదల సామాన్య ప్రజానీకాన్ని అతలాకుతలం చేస్తుంటే ప్రధాని మాత్రం ప్రజాధనంతో అంగరంగ వైభవంగా పర్యటనలు చేస్తున్నారన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు

దుగ్గొండి : ప్రధాని మోదీ సభ దృష్ట్యా మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు పోలీసులు శనివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఎర్రల్ల బాబు, చెన్నూరి కిరణ్‌రెడ్డి, నరిగె ప్రవీణ్, పాదిల నరేష్, నవీన్ ఉన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి మాట్లాడారు. ప్రశ్నించే గొంతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడబలుక్కుని నొక్కుతున్నాయన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీలు ఒక్కటేనని ఇప్పటికయినా ప్రజలు రెండు ప్రభుత్వాలను గద్దె దించాలని పిలుపునిచ్చారు.

అరెస్టు చేయడం అప్రజాస్వామికం

నర్సంపేట రూరల్ : కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎంపీపీ చింతల సాంబరెడ్డి అన్నారు. మోదీ వరంగల్ పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి పర్యటన పేరుతో కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సరికాదన్నారు. తొమ్మిదేళ్లుగా ప్రధాని రాక కోసం ఎదురుచూస్తున్న వరంగల్ జిల్లా ప్రజలకు ఈ పర్యటన మేలు చేస్తుందని, ఆశించిన ప్రజనీకానికి నిరుత్సాహమే మిగిల్చిందన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు ములుక వినోద సాంబయ్య, నాయకులు సారంగం గౌడ్, వంశీ, మోటం రవికుమార్, నవీన్, నాగ, వెంకటేశ్వర్లు, ఎడ్ల ప్రతాప్‌రెడిడ, గంధం నరేందర్, మేర్గు సాంబయ్య, నాడెం నగేష్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టు సరికాదు

నల్లబెల్లి : ప్రధానమంత్రి వరంగల్ పర్యటన సదర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి రెండు రోజులు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్లుగా ప్రధాని మోదీ తెలంగాణ రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏంలేదన్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని అక్రమ అరెస్టులతో పర్యటన విజయవంతమైయిందని బీజేపీ నాయకులు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్, ఉపాధ్యక్షుడు పెంతల కొంరారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా బాష్‌సింగ్, నాయకులు నల్లగొండ సుధాకర్, మామిండ్ల కొమురయ్య, బొట్ల మొగిలి, బేతి భరత్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం

చెన్నారావుపేట : ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా శనివారం కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ అన్నారు. అరెస్టయిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్య, బండి హరిష్, జోరు వీరయ్య, చిట్టె లింగయ్య, వెంకన్న, జైపాల్ రెడ్డి, విజయ్, రమేష్, మానిక్‌రెడ్డి, కుండె రవి ఉన్నారు.